క్వారీ బ్లాస్టింగ్‌తో పంటలకు నష్టం

• రోడ్డుపై బైఠాయించి రైతుల నిరసన


బొంపల్లి వద్ద నిరసన తెలుపుతున్న రైతులు

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి మండలం బొంపల్లి గ్రామ శివారులోని క్వారీల్లో బ్లాస్టింగులు నిర్వహించడంతో తమ పంటలు దెబ్బతినడంతో నష్టపోతున్నామంటూ రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. పెద్దపల్లి–ధర్మారం రోడ్డుపై శుక్రవారం బైఠాయించి నిరసనకు దిగారు. ఈమార్గంలో వాహనాల రాకపోకలకు అంతరాయం కలుగుతోందంటూ సమాచారం అందుకున్న రూరల్ పోలీసులు అక్కడికి చేరుకుని సముదాయించి ఆందోళన విరమింపజేశారు. అయితే గతంలో జరిగిన బ్లాస్టింగ్‌లతో తాము నష్టపోయామంటూ రైతులు పేర్కొన్నారని, ఈ విషయమై విచారణ నిర్వహిస్తున్నట్లు రూరల్ ఎస్సై మల్లేశ్ తెలిపారు. వాస్తవ పరిస్థితులు తెలుసుకున్న అనంతరం అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

క్లుప్తంగా

రాష్ట్రస్థాయి డార్జిబాల్ ఎంపిక పోటీలు


ఎంపికైన క్రీడాకారులు

యైటింక్లయిన్‌కాలనీ: రామగుండం కార్పొరేషన్ యైటింక్లయిన్‌కాలనీ అబ్దుల్‌కలాం స్టేడియంలో స్పందన మోడల్ స్కూల్ ఆధ్వర్యంలో శుక్రవారం రాష్ట్రస్థాయి జూనియర్ డార్జిబాల్ ఎంపిక పోటీలు నిర్వహించారు. రాష్ట్రంలోని 8 జిల్లాల నుంచి సుమారు 130మంది బాలబాలికలు ఎంపిక పోటీల్లో పాల్గొన్నారు. సింగరేణి ఆర్జీ–2 ఏరియా స్పోర్ట్స్ సూపర్‌వైజర్ నరేందర్ రెడ్డి హాజరై పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఎంపిక చేశారు. పోటీల్లో వరంగల్, కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి, మంచిర్యాల, హైదరాబాద్, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల నుంచి క్రీడాకారులు పాల్గొన్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఇండియాన్ డార్జిబాల్ ప్లేయర్ అక్షయ్‌కుమార్, రాష్ట్రస్థాయి డార్జిబాల్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనిల్‌కుమార్, టంగుటూరి రాజయ్య, సత్యనారాయణ, ఓదెలుయాదవ్, నవీన్ పాల్గొన్నారు.

సాయుధ పోరాట వారోత్సవాలు

యైటింక్లయిన్‌కాలనీ: ఆర్జీ–2 ఏరియా యైటింక్లయిన్‌కాలనీ ఏఐటీయూసీ కార్యాలయంలో శుక్రవారం భారత కమ్యూనిస్ట్ పార్టీ కమాన్‌పూర్ మండల ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలు నిర్వహించారు. తెలంగాణ సాయుధ పోరాటంలో అమరులైన వారి చిత్రపటాలకు నివాళి అర్పించారు. భారత కమ్యూనిస్ పార్టీ కమాన్‌పూర్ మండలం కార్యదర్శి కందుకూరి రాజారత్నం, ఏఐటీయూసీ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ ప్రకాశ్, అన్నారావు, పుల్లయ్య, నారాయణ, రామ్మూర్తి, రాజిరెడ్డి, రాజయ్య, శ్రీనివాస్, రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

అవెన్యూ ప్లాంటేషన్ పనుల పరిశీలన

జూలపల్లి: గ్రామాల్లో ఈజీఎస్ పథకంలో నాటిన మొక్కలను కాపాడేందుకు పటిష్ట చర్యలు చేపట్టాలని ఏపీవో సదానందం ఆదేశించారు. మండలంలోని వెంకట్రావుపల్లె ఉపాధిహామీ పథకంలో చేపట్టిన అవెన్యూ ప్లాంటేషన్ పనులను శుక్రవారం ఎంపీవో శేషయ్య సూరితో కలిసి పరిశీలించారు. టీఏ శ్రీకర్, ఎఫ్ఏ, మేట్లు ఉన్నారు.

ఫొటో ఎక్స్‌పో పోస్టర్ ఆవిష్కరణ

రామగుండం: హైదరాబాద్‌లో ఈనెల 19, 20, 21వ తేదీల్లో నిర్వహించే ఫొటో ఎక్స్‌పో పోస్టర్‌ను శుక్రవారం అంతర్గాం మండల కేంద్రంలో తహసీల్దార్ రవీందర్ చేతుల మీదుగా ఫొటోగ్రాఫర్లు ఆవిష్కరించారు. ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పోగుల విజయ్ మాట్లాడుతూ ఫోటో ఎక్స్‌పోకు ఫొటోగ్రాఫర్లు హాజరై తమ పనితనాన్ని మెరుగుపరుచుకోవాలని కోరారు. అసోసియేషన్ ప్రతినిధులు సుందిళ్ల రాకేశ్, కావలి నరేశ్, బుర్ర వినయ్‌సాగర్, దబ్బెట రవి, ఆరుముళ్ల కనకపాల్, మామిడి సాయిచరణ్, కందుగుల కుమార్, అర్శనపల్లి రాజు, కేడం శంకర్, మోదుంపల్లి రామస్వామి, కొత్తూరి రామస్వామి, గోశిక శ్యాం, కోట విశాల్, సత్యనారాయణ ఉన్నారు.

నిబంధనల మేరకు ఇళ్లు నిర్మించుకోవాలి

సుల్తానాబాద్‌రూరల్: ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు నిబంధనల మేరకే ఇల్లు నిర్మించుకోవాలని ఎంపీడీవో దివ్యదర్శన్‌రావు ఆదేశించారు. మండలంలోని గర్రెపల్లిలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో శుక్రవారం ఆయన సమావేశం నిర్వహించారు. ఎంపీడీవో మాట్లాడుతూ ఇళ్లు మంజూరైన లబ్ధిదారులు వెంటనే ఇళ్లు నిర్మించుకోవాలని, నిర్మాణం చేపట్టిన వారికి విడతల వారీగా ఎప్పటికప్పుడు డబ్బులు జమ చేస్తామని పేర్కొన్నారు.

ఆసుపత్రి సందర్శన


అవగాహన కల్పిస్తున్న ఆర్ఎంవో

కోల్‌సిటీ: గోదావరిఖని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి(జీజీహెచ్)ని శుక్రవారం స్థానిక రమేశ్‌నగర్‌లోని వాసవ్య స్కూల్ విద్యార్థులు సందర్శించారు. విద్యార్థుల్లో ఆరోగ్యంపై అవగాహన పెంచడానికి, ప్రభుత్వ వైద్య వ్యవస్థ పనితీరును ప్రత్యక్షంగా చూపించేందుకు ఈ విద్యాయాత్రను పాఠశాల యాజమాన్యం ఏర్పాటు చేసింది. విద్యార్థులు ఆసుపత్రిలోని విభాగాలను సందర్శించారు. విద్యార్థులకు ఆస్పత్రి ఆర్ఎంఓ డాక్టర్ దండె రాజు ప్రత్యేక చొరవ తీసుకొని ప్రతీ విభాగం పనితీరును విద్యార్థులకు వివరించారు. ప్రయోగశాలలో రక్తపరీక్షలు, ఊపిరితిత్తుల పరీక్షలు వంటి ప్రక్రియలను ప్రాక్టికల్‌గా చూపించారు. పాఠశాల వ్యవస్థాపకులు బండి చంద్రమౌళి, డైరెక్టర్ విక్రం, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

బీజేపీని బలోపేతం చేద్దాం


పెద్దపల్లిరూరల్: సన్మానిస్తున్న నాయకులు

పెద్దపల్లిరూరల్: ప్రధానమంత్రి నరేంద్రమోదీ అందిస్తున్న నీతివంతమైన పాలననే ప్రజలు కోరుకుంటున్నారని, ఎన్నికలు ఎప్పుడొచ్చినా ప్రజలు బీజేపీకి అండగా నిలవాలనే కోరుకుంటున్నారని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘునాథరావు అన్నారు. ఇటీవల రాష్ట్ర కమిటీలో చోటు దక్కించుకున్న జిల్లా ప్రభారీ ఇన్‌చార్జిగా వ్యవహరిస్తున్న రఘునాథరావును శుక్రవారం పార్టీ నాయకులు పట్టణంలోని కమాన్ వద్ద సత్కరించారు. బీజేపీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. నాయకులు రాజేశ్వర్‌రావు, పర్వతాలు, సంపత్‌రావు, శ్రీనివాస్, సంపత్‌కుమార్, రాజగోపాల్, ఈర్ల శంకర్, శ్రీకాంత్, కిరణ్, పూరెల్ల రాజేశం ఉన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటా

సుల్తానాబాద్: బీజేపీ కార్యకర్తలకు, ప్రజలకు అండగా ఉంటానని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎర్రవెల్లి రఘునాథ్‌రావు అన్నారు. శుక్రవారం ఆయన హైదరాబాద్ నుంచి మంచిర్యాలకు వెళ్తుండగా సుల్తానాబాద్‌లో కార్యకర్తలు ఆపారు. పార్టీ ఉపాధ్యక్షుడిగా నియామకమైన సందర్భంగా మొదటిసారిగా వస్తున్నందుకు ఆయనకు స్వాగతం పలికి సన్మానించారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవ్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి అశోక్‌రావు, మండల అధ్యక్షుడు కందుల శ్రీనివాస్, పార్టీ సీనియర్ నాయకులు కొమ్ము తిరుపతియాదవ్, లంక శంకర్, రఘుపతిరావు, తిరుపతి, నాగేశ్వర్, శ్రీనివాస్, రాజన్న, పవన్, సతీశ్, సంపత్, కుమార్, సంతోష్, కుమార్, సదయ్య, వెంకటేశ్, సాయి పాల్గొన్నారు.

జాతీయ రహదారి నిర్మాణానికి కేంద్రం సుముఖత

రామగుండం: రామగుండం–హైదరాబాద్ రాజీవ్ రహదారిని ఆరులైన్ల జాతీయ రహదారిగా తీర్చిదిద్దేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని, అందుకు కేంద్ర మంత్రి గడ్కరీ సైతం నిధుల కేటాయింపునకు సుముఖంగా ఉన్నారని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెరబెల్లి రఘునాథరావు అన్నారు. రామగుండం బైపాస్ రోడ్డు వద్ద పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కందుల సంధ్యారాణి నేతృత్వంలో ఆయనకు స్వాగతం పలికారు. ఆయన వెంట మాజీ ఎంపీ బోర్లకుంట వెంకటేశ్ నేత, బీజేపీ అంతర్గాం మండల అధ్యక్షుడు బోడకుంట సుభాశ్, పిడుగు కృష్ణ, కందుల పోశం, రేగొండ సంతోష్ ఉన్నారు.

రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యంతోనే యూరియా కొరత


మాట్లాడుతున్న గుజ్జుల రామకృష్ణారెడ్డి

సుల్తానాబాద్: రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యంతోనే యూరియా కొరత ఏర్పడిందని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే, బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యుడు గుజ్జుల రామకృష్ణారెడ్డి విమర్శించారు. పట్టణంలోని 15వ వార్డులో శుక్రవారం మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ ఏర్పాటు చేసిన బీజేపీ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు కాంగ్రెస్ భయపడుతోందన్నారు. ఎప్పుడు ఎన్నికలు పెట్టినా బీజేపీ కార్యకర్తలు, నాయకులు సిద్ధంగా ఉన్నారన్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి మాట్లాడుతూ పార్టీలోకి ఇతర పార్టీ నాయకులతో పాటు యువకులు అత్యధికంగా చేరడానికి సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. జిల్లా మాజీ అధ్యక్షుడు మీస అర్జున్‌రావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చింతల లింగారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి అశోక్‌రావు, నిర్మలగౌడ్, కార్యదర్శి సాదరి మహేందర్‌యాదవ్, శ్రీనివాస్, మండల అధ్యక్షుడు కందుల శ్రీనివాస్, మిట్టపల్లి ప్రవీణ్‌కుమార్, తిరుపతియాదవ్, సంతోష్‌కుమార్, నాగేశ్వర్, రాజన్న, రాజేంద్రప్రసాద్, సత్యనారాయణ, లత, భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

• విధుల్లో చేరిన జీపీవోలు

కమాన్‌పూర్: మండలంలోని గ్రామాలకు ప్రభుత్వం నూతనంగా నియమించిన జీపీవోలు శుక్రవారం విధులో చేరినట్లు తహసీల్దార్ వాసంతి తెలిపారు. మండలంలో తొమ్మిది గ్రామపంచాయతీలు ఉండగా ఆరు క్లస్టర్లు ఏర్పాటు చేశారు. ప్రస్తుతం రొంపికుంటకు నాగరాజు, పేరపల్లికి రవీందర్, నాగారం గ్రామానికి జ్యోతిని నియమించినట్లు తహసీల్దార్ పేర్కొన్నారు. కమాన్‌పూర్, జూలపల్లి, గుండారం క్లస్టర్లకు జీపీవోలను నియమించాల్సి ఉందన్నారు. కమాన్‌పూర్‌లో పని చేస్తున్న జూనియర్ అసిస్టెంట్ రంజిత్ ఇక్కడి నుంచి బదిలీ అయినట్లు చెప్పారు.

• ఇసుక లారీ పట్టివేత

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి మండలం అందుగులపల్లి వద్ద ఇసుకను అక్రమ నిల్వ చేస్తున్న లారీని పట్టుకుని నలుగురిపై కేసు నమోదు చేసినట్లు రూరల్ ఎస్సై మల్లేశ్ తెలిపారు. అందుగులపల్లి గ్రామానికి చెందిన తలారి సాగర్ తోపాటు జీడినగర్ కు చెందిన మల్లేశ్, జేసీబీ, లారీ డ్రైవర్లపై కేసు నమోదు చేసినట్లు వివరించారు.

• రైతులకు యూరియా పంపిణీ

పాలకుర్తి: మండల పరిధిలోని రైతులకు శుక్రవారం యూరిస్తా బస్తాలు పంపిణీ చేశారు. కన్నాల సొసైటీ, పుట్నూర్ డీసీఎంఎస్ ద్వారా కన్నాల, జీడీనగర్, రాణాపూర్, గుడిపల్లి, ఎల్కలపల్లి, బసంత్‌నగర్ తదితర గ్రామాల రైతులకు మొత్తం 560బ్యాగుల యూరియాతో పాటు 125 బాటిళ్ల నానో యూరియా పంపిణీ చేసినట్లు మండల వ్యవసాయాధికారి ప్రమోద్‌కుమార్ పేర్కొన్నారు. యూరియా పంపిణీ సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా బసంత్‌నగర్ పోలీసుల ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. మండలంలోని గ్రామాల్లో రైతులకు నిరంతరం యూరియా పంపిణీ చేస్తున్నామని ఏవో ప్రమోద్ తెలిపారు.

• అంతర్గాంలో సీఐటీయూ మండల మహాసభ

రామగుండం: అంతర్గాం మండల కేంద్రంలో శుక్రవారం సీఐటీయూ మండల రెండో మహాసభ అధ్యక్షుడు అడారి నర్సింగరావు అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. జిల్లా ఉపాధ్యక్షుడు భిక్షపతి, కోశాధికారి రామాచారి, ప్రతినిధులు మాలెం సురేశ్, దొంతుల పోశం, దుర్గం శంకర్, కండె శంకర్, చిత్తారి మల్లేశ్, తూడూరి శ్రీనివాస్‌గౌడ్, మార్త పోశం, కొండపాక కరుణాకర్ ఉన్నారు.

• 'ఖని'లో లయన్స్ క్లబ్ ప్రారంభం

గోదావరిఖనిటౌన్: లయన్స్ క్లబ్ ఆఫ్ స్ఫూర్తి ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ ఆఫ్ గోదావరిఖని లక్ష్మీనగర్‌ను నూతనంగా ప్రారంభించారు. స్థానిక అడ్డగుంటపల్లిలోని ఎస్ఎస్ బాంకెట్ హాల్‌లో ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. నూతనంగా ఏర్పాటు చేసిన క్లబ్‌కు అధ్యక్షుడిగా అనగం కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శిగా ఆవునూరి శంకర్, కోశాధికారిగా చొక్కారపు వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడిగా గండెశ్రీ వీరేశంతో పాటు మిగతా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఎన్నికైన నూతన కార్యవర్గంతో గవర్నర్ సింహరాజు కోదండరాములు ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతుల శివప్రసాద్, మోర బద్రేశం, వాసుదేవరెడ్డి, నరేశ్, రామస్వామి, ప్రసాద్, రాజేందర్, శ్రీధర్ పాల్గొన్నారు.

• విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

గోదావరిఖనిటౌన్: శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ పాఠశాల, కళాశాలలను పునర్ నిర్మించాలని, సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలు కేటాయించాలని, విద్యారంగానికి నిధులు కేటాయించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రేణికుంట్ల ప్రీతం కోరారు. శుక్రవారం ఆయన ఆధ్వర్యంలో కలెక్టర్ కోయ శ్రీహర్షను కలిసి వినతిపత్రం అందజేశారు. నాయకులు సాయి అజాద్, సురేశ్ ఉన్నారు.

• బీసీ సదస్సు విజయవంతం చేయాలి

ఎలిగేడు: కరీంనగర్ జిల్లా కేంద్రంలో బీసీ ఇంటెలక్చువల్ ఫోరం ఆధ్వర్యంలో ఈనెల 14న జరిగే సదస్సును విజయవంతం చేయాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఉపసర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు, బీసీ సంఘం నాయకుడు గుడుగుల మహేందర్ కోరారు. మండల కేంద్రంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఇంటలెక్చువల్ ఫోరం చైర్మన్ రిటైర్డ్ ఐఏఎస్ టి.చిరంజీవులు ఈ సదస్సుకు హాజరవుతున్నట్లు తెలిపారు. మాజీ వార్డు సభ్యులు ముత్యాల మల్లేశం, అజయ్ పాల్గొన్నారు.

• ప్రభుత్వ నిర్లక్ష్యంతో యూరియా కొరత

ఎలిగేడు: కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో యూరియా కొరత ఉందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బైరెడ్డి రాంరెడ్డి, మాజీ అధ్యక్షుడు తానిపర్తి మోహన్‌రావు ఆరోపించారు. మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులతో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. రైతులకు సరిపడా యూరియా రెండురోజుల్లోగా అందజేయాలని, లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు. మాజీ సర్పంచ్‌లు పెద్ది సమ్మయ్య, రాచర్ల కొండయ్య, చీకటి సంతోష్, శాంతిరెడ్డి, కోమల్‌రెడ్డి, కవ్వంపల్లి నారాయణ, న్యాతరి పోచయ్య, బాసంపల్లి వినోద్, బాపయ్య, రమేశ్, సతీశ్, విజయ్, లక్ష్మన్ పాల్గొన్నారు.

• సులభతర విధానంలో విద్యాబోధన

జూలపల్లి: విద్యార్థులకు అర్థమయ్యే సులభతర విధానంలో ఉపాధ్యాయులు విద్యాబోధన చేయాలని మండల విద్యాధికారి సరస్వతి సూచించారు. మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో సుల్తానాబాద్, ఎలిగేడు, జూలపల్లి, ధర్మారం మండలాల గణిత, సాంఘికశాస్త్రం బోధన ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న స్కూల్ కాంప్లెక్స్ శిక్షణ సమావేశంలో ఆమె పలు సూచనలు చేశారు. స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రవీందర్ (తెలుకుంట), ఎస్.లక్ష్మన్(జూలపల్లి), ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

హక్కుల కోసం రాజీలేని పోరాటం


ఇస్మాయిల్

గోదావరిఖని: సింగరేణి కార్మికుల హక్కుల సాధనలో రాజీలేని పోరాటం చేస్తామని హెచ్ఎంఎస్ కేంద్ర కార్యదర్శి ఖాజీమహ్మద్ ఇస్మాయిల్ నిజామి అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటానికి తమ యూనియన్ సిద్ధమైందన్నారు. కార్మికులకు సొంతింటి పథకం అమలు చేయాలని, పెర్క్స్‌పై ఇన్‌కంటాక్స్ యాజమాన్యం చెల్లించాలని కోరారు. నూతన ప్రమోషన్ పాలసీ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే కాంట్రాక్టు కార్మికులు హైపవర్ కమిటీ వేతనాలు అమలు చేయాలన్నారు. సంస్థకు రావాల్సిన బకాయిలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలన్నారు. రాబోయే రోజుల్లో యూనియన్ గెలుపే లక్ష్యంగా కార్మికులకు దగ్గరవుతున్నామని పేర్కొన్నారు.

జాతీయ ఉపాధిహామీ సోషల్ ఆడిట్ గ్రామసభలు

కాల్వశ్రీరాంపూర్: మండలంలోని పలు గ్రామ పంచాయితీ కార్యాలయాల్లో శుక్రవారం జాతీయ ఉపాధిహామీ పథకం సోషల్ ఆడిట్ గ్రామసభలు నిర్వహించారు. 2024–25లో ఆయా గ్రామాల్లో చేపట్టిన పనులను సామాజిక తనిఖీ బృందం ఇంటింటి సర్వే చేసి నివేదిక తయారు చేస్తారని ఏపీవో మంజుల తెలిపారు. మండలంలోని పందిల్ల, కాల్వశ్రీరాంపూర్, ఇదులాపూర్, మీర్జంపేట, మల్యాల, అంకంపల్లి, జాఫర్‌ఖాన్‌పేట, వెన్నంపల్లి, కిష్టంపేట, పెగడపల్లి, కూనారం, పెద్దంపేట గ్రామాల్లో సామాజిక తనిఖీ గ్రామసభలు నిర్వహించారు. ఎంపీవో అరిఫ్‌హుస్సేన్, ఏపీవో మంజుల, స్పెషలాఫీసర్లు, కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, సోషల్ ఆడిటర్లు, ఉపాధిహామీ కూలీలు పాల్గొన్నారు.

జోనల్ స్థాయి పోటీలకు విద్యార్థి ఎంపిక

కమాన్‌పూర్: మండల కేంద్రంలోని జెడ్పీ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న శ్రీశ్రావ్య గోదావరిఖనిలో జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కరాటే విభాగంలో ప్రతిభ కనబరిచి జోనల్ స్థాయికి ఎంపికైందని ఎంఈవో విజయ్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం పాఠశాలలో శ్రావ్యను ఎంఈవోతో పాటు కరాటే మాస్టర్ కుక్క సతీశ్, ఉపాధ్యాయులు అభినందించారు.

డబ్బులు చెల్లించాలంటూ బాధితుల ఆందోళన

కమాన్‌పూర్: మండలంలోని రొంపికుంటకు చెందిన గుమ్మడి హైమావతి అనే మహిళ తన వద్ద భూమి విక్రయం పేరుతో తీసుకున్న డబ్బులు చెల్లించాలంటూ శుక్రవారం బాధితులు హైమావతి ఇంటి ఎదుట ఆందోళన చేపట్టారు. కొంత మంది వద్ద అప్పుగా తీసుకోగా, మరొకరి వద్ద తమకు చెందిన భూమిని అమ్ముతానని పత్రాలు రాయించుకొని డబ్బులు తీసుకొని ఇబ్బందులకు గురి చేస్తోందన్నారు. బాధితులతో పాటు ఆమె కుటుంబ సభ్యులు కూడా ఆందోళన చేపట్టారు. తమ వద్ద తీసుకున్న డబ్బులు చెల్లించాలని అడిగితే తమపైనే అక్రమ కేసులు పెడుతూ భయభ్రాంతులకు గురి చేస్తోందని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు.

విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి

జ్యోతినగర్: బెస్ట్ అవలేబుల్ స్కీమ్ ద్వారా ఎంపికైన విద్యార్థులను ఫీజులు కట్టాలని స్కూల్ యాజమాన్యం వేధిస్తోందని ఎంఈవో జింక మల్లేశంకు శుక్రవారం విద్యార్థుల తల్లిదండ్రులు వినతి పత్రం అందించారు. మూడేళ్లుగా ప్రభుత్వం ఈ స్కీమ్ ద్వారా ఎంపికైన విద్యార్థులకు రావాల్సిన నిధులను స్కూల్ యాజమాన్యానికి ఇవ్వడం లేదని, పిల్లలే బుక్స్, యూనిఫాం, టై, బెల్ట్, షూస్, బస్సు ఫీజులు తప్పనిసరిగా చెల్లించాలని ఒత్తిడి తీసుకువస్తున్నారని వాపోయారు. సమస్యను స్థానిక ఎమ్మెల్యేకు, జిల్లా కలెక్టర్‌కు విన్నవించామని తెలిపారు. సమస్యను పరిష్కరించి పిల్లలకు న్యాయం చేయాలని కోరారు.

మోడల్ స్కూల్‌లో నమూనా ఎన్నికలు


ఓటు వేస్తున్న ప్రిన్సిపాల్ గోల్డి బల్బీర్‌కౌర్

సుల్తానాబాద్‌రూరల్: మండలంలోని గర్రెపల్లిలో గల మోడల్ స్కూల్‌లో శుక్రవారం విద్యార్థులకు నమూనా ఎన్నికలు నిర్వహించారు. ఈ సందర్భంగా తరగతి గది లీడర్ కోసం ఎన్నికలు నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు ఓటు హక్కును వినియోగించుకొని లీడర్‌ను ఎన్నుకున్నారు. అనంతరం ప్రిన్సిపాల్ గోల్డి బల్బీర్‌కౌర్ మాట్లాడుతూ భారత ఎన్నికల విధానంపై విద్యార్థులకు అవగాహన కల్పించడం, నాయకత్వ లక్షణాలు పెంపొందించేందుకు నమూనా ఎన్నికలు ఉపయోగపడుతాయన్నారు.


కోల్‌సిటీ: రోగాలు నయం కావాలని ఆస్పత్రికి వెళ్తే కొత్త రోగాలు అంటుకునేలా ఉంది గోదావరిఖనిలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి(జీజీహెచ్) పరిస్థితి. పాత బ్లాక్ భవనంలోని పీడియాట్రిక్ తదితర పలు కీలక ఇన్‌వార్డుల వెనుక అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మురుగునీరు లీకేజీ అవుతోంది. దీంతో వర్షం కురిసిన నీరు ఎక్కడికక్కడ నిలిచి దోమలు, ఈగలకు స్థావరంగా మారింది. చర్యలు తీసుకోవాల్సిన ఆస్పత్రి అధికారులు ఏమీపట్టనట్లుగా వ్యవహరిస్తుండడంపై పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా వైద్యాధికారులు స్పందించి ఆస్పత్రి ఆవరణలో అస్తవ్యస్తమైన పారిశుధ్యాన్ని మెరుగుపర్చాలని రోగులు, వారి బంధువులు డిమాండ్ చేస్తున్నారు.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 97053 46608, 98499 71500

కార్మికుల సమస్యలు పరిష్కరించాలని బీఎంఎస్ ధర్నా


గోదావరిఖని: ఆర్జీ–1 జీఎం ఆఫీస్ ఎదుట ధర్నా

గోదావరిఖని: తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం బీఎంఎస్ ఆధ్వర్యంలో ఆర్జీ–1 జీఎం ఆఫీస్ ఎదుట ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో సారంగపాణి, రాంమూర్తి, నర్సింహులు, తిరుపతి, రాజశేఖర్ పాల్గొన్నారు.

ఆర్జీ–2 ఏరియాలో..

కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బీఎంఎస్ అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య ఆధ్వర్యంలో ఆర్జీ–2 జీఎం కార్యాలయం ఎదుట శుక్రవారం ధర్నా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి సింగరేణికి రావాల్సిన బకాయిలు చెల్లించాలని, హైపవర్ కమిటీ వేతనాలు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు వడ్డేపల్లి కుమారస్వామి, గట్లు శ్రీనివాస్, ఆకుల హరీశ్, తుంగ జనార్ధన్, నూతి శ్రీమన్నారాయణ పాల్గొన్నారు.

గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు విఫలం

రామగిరి: సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు పూర్తిగా విఫలమయ్యాయని బీఎంఎస్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ పొన్నమనేని వేణుగోపాలరావు అన్నారు. ఆర్జీ–3 జీఎం కార్యాలయం ఎదుట శుక్రవారం నిర్వహించిన ధర్నాలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి రావాల్సిన బకాయిల చెల్లింపు, లాభాల వాటా 40శాతం చెల్లింపు, ఆదాయ పన్ను మినహాయింపు తదితర డిమాండ్లను నేరవేర్చాలన్నారు. ఆర్జీ–3 ఏరియా ఉపాధ్యక్షుడు ఆర్కాల ప్రసాద్‌గౌడ్, బ్రాంచ్ కార్యదర్శి రౌతు రమేశ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ గోగుల విద్యాసాగర్, కార్యదర్శి, పిట్ సెక్రటరీ రాజమహేందర్‌రెడ్డి, పాక కృష్ణ, ఎండీ జానీ, వెంకటేశ్, రమేశ్ పాల్గొన్నారు.

ఏరియాస్థాయి నిర్మాణాత్మక సమావేశం

రామగిరి: ఆర్జీ–3, ఏపీఏ ఏరియాలో గుర్తింపు సంఘమైన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ప్రతినిధులతో గురువారం జీఎం కార్యాలయంలో ఏరియాస్థాయి నిర్మాణాత్మక సమావేశం నిర్వహించారు. ఏరియాకు సంబంధించిన పలు అంశాలపై ఆర్జీ–3, ఏపీఏ జీఎంలు నరేంద్ర సుధాకర్‌రావు, కొలిపాక నాగేశ్వరరావు, గుర్తింపు సంఘం బ్రాంచ్ కార్యదర్శి రామచంద్రారెడ్డి చర్చించారు. స్ట్రక్చరల్ కమిటీ సభ్యులు జూపాక రాంచందర్, డి.తిరుపతిరావు, రాఘవ, ఏరియా ఇంజనీర్ శేఖరబాబు, ప్రాజెక్ట్ ఆఫీసర్లు వెంకటరమణ, రాజశేఖర్, పర్సనల్ విభాగాధిపతి సుదర్శనం, సివిల్ డీజీఎం రాజేంద్రకుమార్, అధికారులు సునీల్ ప్రసాద్, మేఘన పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ కార్మికులకు 15శాతం వాటా ప్రకటించాలి


మాట్లాడుతున్న ఐఎఫ్‌టీయూ నాయకులు

యైటింక్లయిన్‌కాలనీ: సింగరేణి సంస్థలో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు సింగరేణి లాభాల్లో 15శాతం వాటా ప్రకటించాలని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.అశోక్ కోరారు. ఆర్జీ–2 ఏరియా యైటింక్లయిన్‌కాలనీలో కాంట్రాక్ట్ కార్మికులతో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరేణిలో లాభాలు రావడంలో కాంట్రాక్ట్ కార్మికులు సైతం కష్ట పడ్డారన్నారు. వారికి కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. లాభాల్లో వాటాను కాంట్రాక్ట్ కార్మికులకు ప్రకటించేలా యజమాన్యం ఆలోచించి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. దేశాయ్‌నాయక్, లక్ష్మి, రాము, రమేశ్, వెంకటేశ్, నీలమ్మ, లలిత, లక్ష్మి, నర్సయ్య పాల్గొన్నారు.

ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోండి

రామగిరి: సింగరేణి సేవాసమితి ద్వారా వివిధ నైపుణ్యాభివృద్ధి కోర్సుల్లో నిరుద్యోగ మహిళలకు ఇస్తున్న ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని ఆర్జీ–3, ఏపీఏ సేవా అధ్యక్షురాలు నరేంద్ర అలివేణి అన్నారు. మండలంలోని సెంటినరికాలనీ కమ్యూనిటీ హాల్‌లో శుక్రవారం మహిళలకు నిర్వహించిన రాత పరీక్షను ఆమె పరిశీలించారు. 2024–25లో ఆర్జీ–3, ఏపీఏ ఏరియాల్లోని సింగరేణి సేవాసమితి ఆధ్వర్యంలో సెంటినరీకాలనీ, రత్నాపూర్, ఆదివారంపేట, లద్నాపూర్ గ్రామాల్లో నిర్వహించిన టైలరింగ్, మగ్గం వర్క్స్, ఫ్యాషన్ డిజైనింగ్, బ్యూటీషియన్ కోర్సుల్లో శిక్షణ పొందిన 183 మంది మహిళలకు తెలంగాణ ఖాదీ గ్రామోద్యోగ్ మహా విద్యాలయం, హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాత పరీక్షకు హాజరైన అభ్యర్థులకు ప్రశ్నపత్రాలు అందజేశారు. పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, కోఆర్డినేటింగ్ ఆఫీసర్ పి.రాజేశం, హైదరాబాద్ విభాగం సింగరేణి సేవాసమితి కోఆర్డినేటర్ డి.ఎస్.శివకుమార్, ఖాదీ గ్రామోద్యోగ్ ప్రతినిధి రాజశేఖర్, సేవా కార్యదర్శి ఆర్.ఉమదేవి, సంయుక్త కార్యదర్శి బి.అరుణ పాల్గొన్నారు.

రెండోరోజు బ్యాలెట్ ఓటింగ్

గోదావరిఖని: సింగరేణి కార్మికులకు సొంతింటి పథకం అమలు చేయాలని కోరుతూ శుక్రవారం అన్ని గనులపై బ్యాలెట్ ఓటింగ్ కొనసాగింది. గురువారం ప్రారంభించిన కార్యక్రమం రెండో రోజు కూడా అన్ని గనులపై సీఐటీయూ నాయకులు ఓటింగ్ నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు మెండె శ్రీనివాస్, ఆరెపల్లి రాజమౌళి, ఆసరి మహేశ్, బి.రఘువరన్, జంగాపల్లి మల్లేశ్, బొగ్గారం శ్రీనివాసరావు, ఇప్పలపల్లి సతీశ్‌కుమార్, వంగల శివరాంరెడ్డి, నరేశ్ పాల్గొన్నారు. ఆర్జీ–2 ఏరియాలో కూడా బ్యాలెట్ ఓటింగ్ నిర్వహించారు.

ఏచూరి ఆశయాలను సాధిద్దాం

పెద్దపల్లిరూరల్: సీపీఎం అగ్రనేత సీతారాం ఏచూరి ఆశయాలను సాధిద్దామని పార్టీ జిల్లా కార్యదర్శి ముత్యంరావు పిలుపునిచ్చారు. పెద్దపల్లిలో శుక్రవారం ఏచూరి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. నాయకులు అశోక్, జ్యోతి, రవీందర్, ప్రశాంత్, సందీప్, మధు, శ్రావణ్, సిద్దు, పూజిత ఉన్నారు.